క్లుప్తంగా

రైలు ప్రమాద బాధితులను ఆదుకోవాలి

కల్వకుర్తిరూరల్: పశ్చిబెంగాల్ జరిగిన రైలు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ ఆరీఫుద్దీన్ సోమవారం ఒక ప్రకటన కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన నార్లకంటి పాండు కుటుంబానికి సోమవారం కుప్పగండ్ల సగర సంఘం ఆధ్వర్యంలో రూ.10 వేలు, నార్లకంటి సత్యం రూ.5వేలు, వావిలాల గజ్జెలయ్య రూ.3వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఆలేటి నారాయణసాగర్, శ్రీనివాస్, రాజుసాగర్, వెంకట్ సాగర్, జంగయ్య, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

యువతకు ఉపాధి కల్పించాలి



కోడేరు: నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కాగిత పరిశ్రమ, సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉందన్నారు. సహజ వనరులు ఉన్నాయని ప్రభుత్వాలు పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహ, వెంకటమ్మ, రాజేష్, రవి,రాములు తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో శారీరకదారుఢ్యం



తాడూరు: కరాటేతో శారీరకధారుఢ్యం కలుగుతుందని మాస్టర్ ఎర్రోళ్ల వెంకటస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కూచుకుళ్ల సౌభాగ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కరాటే పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలను ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటేతో ఆత్మస్థైర్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు.

సామాజిక సేవే లక్ష్యం

కల్వకుర్తిరూరల్: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక సేవలు అందించడమే వాసవీక్లబ్ లక్ష్యమని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సభ్యుడు పిప్పల్ల విశ్వేశ్వర్‌రావు అన్నారు. సోమవారం వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలో డానేటుడస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, వృద్ధులకు చేతికర్రలు, మున్సిపల్ సిబ్బందికి చీరలు పంపిణీ చేసి వారిని సత్కరించారు. దేవాలయంలో సిమెంట్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ భవిష్యత్‌లో సేవ కార్యక్రమాలు విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఇంటర్‌నేషనల్ అడిషనల్ ట్రెజరర్ హరికృష్ణ, సత్యం, సంతోష్, శంకర్, కల్మిచర్ల గోపాల్, మనోహర్, శ్రీనివాసులు, శ్రీలక్ష్మి, అశోక్, ధనలక్ష్మితోపాటు పలువురు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కలు పంపిణీ

లింగాల: మండలంలోని అవుసలికుంటలో సోమవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో ఇంటింటికి కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ఇంటింటా చెట్లు–ఊరంతా వనంలో భాగంగా తక్కువ ధరకు ప్రతి ఇంటికి నాలుగు కొబ్బరి మొక్కలు అందించినట్లు ఆర్డీటీ ఎస్టీఓ రాంబాబు తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. చెట్టుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో గద్ద శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ రద్దు చేయాలి

కొల్లాపూర్ రూరల్: దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ పరీక్ష రద్దు చేసి మరోసారి పరీక్ష నిర్వహించాలని దళిత దండు రాష్ట్ర అధ్యక్షుడు బచ్చలకూర బాల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టీఏ పరీక్షను సక్రమంగా నిర్వహించలేదన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నీట్ పరీక్ష జరిగిన విధానంపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. తెలంగాణ విద్యార్థులకు చాలా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



కల్వకుర్తిలో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కొల్లాపూర్‌లో మతపెద్దను సన్మానిస్తున్న రంగినేని జగదీశ్వరుడు



దోమలపెంటలో..

భక్తిశ్రద్ధలతో బక్రీద్

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పండుగను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. అచ్చంపేట పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

- కల్వకుర్తి పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లింలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మాజీ మంత్రి చిత్తరంజన్‌దాసు, మాజీ సర్పంచ్‌లు ఆనంద్, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, శేఖర్ పలువురు పాల్గొన్నారు.
- లింగాల మండల కేంద్రంలో మసీదులు, ఈద్గాలను ముస్తాబ్ చేశారు. లింగాల, అంబట్‌పల్లి, అప్పాయపల్లి, మాడాపూర్, కోమటికుంట తదితర గ్రామాల్లో సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు చేయూత అందించారు.
- కొల్లాపూర్ పట్టణంలోని మసీదు, ఖాదర్‌పాషా దర్గా సమీపంలోని ఈద్గాలో ప్రార్థనలకు అధికసంఖ్యలో తరలివచ్చారు. టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు ఈద్గావద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.
- దోమలపెంట ఈద్గా వద్ద మతపెద్ద ఇమామ్ మోయిజుద్దీన్ ధార్మిక సందేశం ఇచ్చారు. ఎంపీటీసీ మల్లిఖార్జున, ముస్లింలు పాల్గొన్నారు.
- తాడూరు మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ముస్లింలు కొత్త బట్టలు ధరించి ర్యాలీగా ఈద్గాల వద్దకు వెళ్లారు. జెడ్పీటీసీ రోహిణి, ఎంపీపీ శ్రీదేవి, ఎంపీటీసీ రేణుక శుభాకాంక్షలు తెలిపారు.
- తెలకపల్లి మండల కేంద్రంతోపాటు గౌరారం, నడిగడ్డ, చిన్నముద్దునూర్, కార్వంగ, ఆలేరు, గౌరెడ్డిపల్లి, రాకొండ తదితర గ్రామాల్లో బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మతపెద్దలు బక్రీద్ పర్వదిన విశిష్టత ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో కుర్షిద్, రహీం, యూసూప్, షరీఫ్, బిక్కుసాయబు, రహమతుల్లా, బషీర్, సైదులు, పాల్గొన్నారు.
- పెద్దకొత్తపల్లి మండల కేంద్రంతోపాటు పెద్దకార్పాముల, యాపట్ల, మర్రికల్, సాతాపూర్, కల్వకోల్ గ్రామాలల్లో సకాలంలో వర్షాలు బాగా కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జహంగీర్, నిరంజన్, సాదిక్, ఖదీర్, కాశీం, షకీల్, సలీం, మున్నీర్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

- పెంట్లవెల్లి మండల కేంద్రంలో జామియా మసీదు నుంచి ర్యాలీగా సమాద్‌కట్ట దగ్గర ఉన్న దర్గా దగ్గరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రార్థనలు చేశారు. జటప్రోల్ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మదుగం నర్సింహయాదవ్, గోవింద్‌గౌడ్, నల్లపోతుల గోపాల్, రామన్‌గౌడ్, గోపినాయక్‌లు పాల్గొన్నారు.
- బల్మూర్ ఈద్గా వద్ద ముస్లిం ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
- చారకొండ మండలంలోని జూపల్లి, చారకొండ, గోకారం, తుర్కలపల్లి గ్రామాల్లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి మత పెద్దలు ధార్మిక సందేశం ఇచ్చారు. జూపల్లిలో నాగర్‌కర్నూల్ డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో ముస్లింలు ముస్తాఫా, అజీమ్, బాలేమియా, సీరాజ్, కమాలోద్దిన్, రషీద్, సలీం, బాబు, రియాజ్, సాధిక్, బిక్కన్ ఉన్నారు.
- ఉప్పునుంతల మండల కేంద్రంతో పాటు సదగోడు, వెల్టూరు, పెనిమిళ్ల, మర్రిపల్లి రోడ్డు మార్గం సమీపంలో ఉన్న ఈద్గాల వద్ద పేద ముస్లింలకు ఆర్థికసాయం అందజేశారు. పలు కుటుంబాలకు ఖుర్బానీ పంపిణీ చేశారు. ఇమాం గఫార్, మన్సూర్‌ఖాన్, బషీర్, బురాన్, ఇబ్రహీం, హబీబ్, చాంద్‌పాష, మహమూద్, హరీఫ్, మస్తాన్, జహీర్, ఉస్సేన్, రజాక్, గౌస్, జహంగీర్ పాల్గొన్నారు.
- కోడేరు మండల కేంద్రంతో పాటు ఎత్తం జనంపల్లి, తీగలపల్లి, మైలారం, నర్సాయిపల్లి తదితర గ్రామాల్లో ముస్లిలు బక్రీద్ వేడుకలను నిర్వహించారు. మండల కోఆప్షన్ మెంబర్ అబ్దుల్‌కరీం, ఎండీ యాహియా, బాబు, ఎగ్బల్, ఇమ్రాన్, పాషా, ఫారుక్, ఫెరోజ్, రఫీ, కండక్టర్ ఖాజా, నయీం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.
- కల్వకుర్తిరూరల్ పరిధిలో మార్చాల, రఘుపతిపేట, లింగసానిపల్లి, తోటపల్లి, గుండూరు తదితర గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
- వెల్దండ మండల కేంద్రంతో పాటు కొట్ర, పోతేపల్లి, లింగారెడ్డిపల్లి, కుప్పగండ్ల, అజిలాపూర్ తదితర గ్రామాల్లో ముస్లింలకు ప్రజాప్రతినిధులు, ముస్లిం నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



అమ్రాబాద్‌లో..



పదరలో..

- అమ్రాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో మతపెద్దలు ధార్మిక సందేశం ఇచ్చారు. విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్ద నసీర్, ఎంపీటీసీ రహీం, డాక్టర్ సైపుల్లాఖాన్, ఖాదర్, నయిముల్లా, మేరాజ్, షమీముల్లా, బాబలి, జాకీర్, ఇస్మాయిల్, ఖలిముల్లా, అజ్మత్, అజ్జు, మన్సూర్, బాబా తదితరులు ఉన్నారు.
- అమ్రాబాద్, పదరలో ఈద్గాలను ముస్తాబు చేశారు. పెద్దల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు.
- కొల్లాపూర్ రూరల్ పరిధిలోని కుడికిల్ల, సోమశిల, ఎల్లూరు, సింగోటం, చుకాయిపల్లి, తదితర గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



తాడూరులో..



తెలకపల్లిలో..



పెద్దకొత్తపల్లి మండలం యాపట్లలో..



జటప్రోల్‌లో..



వెల్దండ మండలం కొట్రలో



చారకొండ మండలం జూపల్లిలో..



కల్వకుర్తి మండలం మార్చాలలో..



లింగాల మండలం అంబట్‌పల్లి ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వెలగని హైమాస్ట్ లైట్లు



← గౌరారం ఎస్సీ కాలనీలో వెలుగని వీధి, హైమాస్ట్ లైట్లు

తెలకపల్లి: మండలంలోని గౌరారంలో హైమాస్ట్ లైట్లు వెలగక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీతోపాటు పలు చోట్ల వీధిలైట్లు లేక రాత్రివేళలో గ్రామస్తులు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎస్సీ కాలనీలో వీధిలైట్లు వెలగక నెలలు గడుస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోయారు. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు హైమాస్ట్ లైట్లు ఉన్న స్తంభానికి విద్యుత్‌సరఫరా అయ్యి ముగ్గురికి కరెంట్‌షాక్ తగిలింది. ప్రమాదం నుంచి బయటపడ్డారు. దీంతో అధికారులు ఉన్న కనెక్షన్ తొలగించారు. ఇప్పటివరకు అధికారులు కనెక్షన్ ఇవ్వకపోవడంతో కాలనీలో రాత్రివేళ అంధకారం నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో పాములు, తేళ్లు, విషసర్పాలు సంచరిస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌లు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎంపీ మల్లురవిని కలిసిన నాయకులు



కల్వకుర్తి రూరల్: ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించిన మల్లురవిని సోమవారం హైదరాబాద్‌లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తోటపల్లి మాజీ సర్పంచ్ రాజేష్‌రెడ్డి ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

జాతీయ బ్యాంకు లేక ఇబ్బందులు



పెద్దకొత్తపల్లిలో ఉన్న ఏపీజీవీబీ బ్యాంకు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో జాతీయ బ్యాంకు లేకపోవడంతో రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ఏటీఎం సౌకర్యం లేకపోవడంతో ఖాతాదారులకు తిప్పలు తప్పడం లేదు. డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ప్రాంతాలకు 25 కిలోమీటర్లు దూరం వెళ్లి రావాల్సిన దుస్థితి నెలకొంది. మండల కేంద్రంతోపాటు కల్వకోల్‌లో ఏపీజీవీబీ బ్యాంకులు ఉన్నాయి. ఈ బ్యాంకులలో డబ్బులు జమ, డ్రా చేయాలన్నా గంటల తరబడి బ్యాంకులో వేచి ఉండాల్సిన పరిస్థితి. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు డీడీల కోసం నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ వెళ్లి తీసుకొచ్చే పరిస్థితి దాపురించింది. కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకులో రైతులకు పంట రుణాలు రూ. 38 కోట్లు 5821 మంది రైతులకు రుణాలు ఇచ్చారు. మహిళా సంఘాలకు రూ.14 కోట్లు, వ్యాపారులకు రూ.25 కోట్లు, బంగారు తాకట్టు పెట్టి రూ.15 కోట్లు పొందారు. ప్రతి నిత్యం వేలాదిమంది బ్యాంకుకు రావడంతో బ్యాంకులోకి వెళ్లి పనులు చేసుకునేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. కల్వకోల్ ఏపీజీవీలో పంట రుణాలు రూ.32 కోట్లు 4320 మంది రైతులకు, మహిళలకు రుణాలు రూ.12 కోట్లు, వ్యాపారులకు రూ.1.50 కోట్లు, బంగారు రుణాలు రూ.12 కోట్లు ఇచ్చారు. నిత్యం ఖాతాదారులతో బ్యాంక్ కిటకిటలాడుతోంది. మండల కేంద్రంలో జాతీయ బ్యాంకు లేకపోవడంతో వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

సమయం వృథా అవుతోంది



మండల కేంద్రంలో ఉన్న ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలో డబ్బులు జమచేసేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సిందే. డబ్బులు డ్రా చేయాలన్న గంటల తరబడి క్యూ లో నిల్చోవల్సిన పరిస్థి ఉంది. బ్యాంకు రద్దీని దృష్టిలో పెట్టుకొని జాతీయ బ్యాంకును ఏర్పాటు చేస్తే రైతులకు, ప్రజలకు, మహిళలకు సౌకర్యంగా ఉంటుంది. – మల్లయ్య, రైతు పెద్దకొత్తపల్లి

ఏటీఎం సౌకర్యం కల్పించాలి



ఏటీఎం సౌకర్యం లేకపోవడంతో వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు డ్రా చేసుకునేందుకు నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ వెళ్తున్నాం. మండల కేంద్రంలో ఏటీఎంతోపాటు జాతీయ బ్యాంకును ఏర్పాటు చేయాలి. అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. – మల్లేష్ పెద్దకొత్తపల్లి

అసంపూర్తిగా అదనపు గదులు



పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన అదనపు గది

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 2012వ సంవత్సరంలో అదనపు గది నిర్మాణం కోసం రూ.2 లక్షలు, ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం ఆరేళ్ల కిందట రూ.30 లక్షలు, ముష్టిపల్లి ఉన్నత పాఠశాల, పెద్దచర్ల ఉన్నత పాఠశాల, కల్వకోల్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల కోసం ఒక్కొక్క పాఠశాలకు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.30లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే సంబంధిత కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. ఇటీవల జెడ్పీహెచ్ఎస్ లో అదనపు గదుల నిర్మాణాలను జిల్లా పరిషత్ సీఈఓ గోపాల్‌నాయక్ పరిశీలించారు. రూ.3 లక్షలు వెచ్చించి తలుపులు కిటికీలు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తే గదులు వినియోగించుకోవచ్చని వెంటనే పనులు ప్రారంభించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన గదులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో భక్త లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో 6వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృత, సుగంధ ద్రవ్యాలతో అభిషేకంతో పూర్ణాహుతి పూజలు చేశారు. ఆలయ కల్యాణ క్రతువులో యజ్ఞోపవిధారణ, జీలకర్ర బెల్లం, కన్యాదానం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడిబియ్యం నింపుట క్రతువులు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద పంపిణీ చేశారు. కల్యాణోత్సవం తిలకించేందుకు 12 వందల భక్తులు వచ్చినట్లు వ్యవస్థాపక ధర్మకర్త గురుమాత కాశంశెట్టి విజయలక్ష్మి తెలిపారు.

శ్రీశైలం జగద్గురు పీఠాధిపతికి పాదపూజ



ఆశీర్వచనం చేస్తున్న పీఠాధిపతి

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలో విశ్వారాధ్య కాలనీలో శనేశ్వర దేవాలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి స్వగృహంలో సోమవారం శ్రీశైల పీఠాధిపతి శ్రీగిరి సూర్యసింహాసనదీశ్వర, 1008 శ్రీశైల జగద్గురు డాక్టర్ చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి వారికి పాదపూజ చేశారు. వీరశైవ ఆగమన శాస్త్ర ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ గురువులను స్వయంగా ఆరాధిస్తే విశేష గురుబలం పెరుగుతుందని అన్నారు. పాదసేవ మహాభాగ్యమని అన్నారు. భక్తులకు వేద ఆశీర్వచనం అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు గవ్వమఠం శంకరయ్య, ఉమ్మయ్య, సంతోష్, ప్రణవనాథ్, మనోజ్, విశ్వారాధ్య, మల్లికార్జున్, జయంత్, రేణుకాచార్యులు, జగదీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.